# 3.6 కిలో మీటర్లు.. రూ. 3.50 కోట్లు

- మాదారం కలాన్-ఇటుకుల పహాడ్ బీటీ రోడ్డు నిర్మాణానికి మంజూరైన నిధులు
- 4న శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే కిశోర్ కుమార్
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



శాలిగౌరారం: కంకర తేలిన ఇటుకులపహాడ్ రోడ్డు

శాలిగౌరారం, అక్టోబర్ 1: మండలంలోని మాదారం కలాన్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఇటుకులపహాడ్ గ్రామానికి వెళ్లే రోడ్డు సక్రమంగా లేకపోవడంతో కోన్నేండ్లుగా ప్రజలు, ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కోన్నారు. పెద్ద పెద్ద గుంతలు, కంకర రాళ్లు తేలి పాదచారులు సైతం నడవలేని దుస్థితి ఉండేది.రాత్రి వేళల్లో ప్రమాదాలు సైతం జరిగిన సంఘటనలు ఉన్నాయి. దాంతో రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సీఆర్ఆర్ గ్రాంట్ నిధుల నుంచి రూ.3.50 కోట్లు మంజూరు చేయించారు. అయితే 3.6 కిలోమీటర్ల దూరం గల, రోడ్డు వెడల్పు 33 ఫీట్లతో బీటీ రోడ్డును నిర్మిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. డబుల్ లేయర్ బీటీతో పటిష్టంగా నిర్మించున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోని రోడ్డుకు నిధులు మంజూరు చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### 4న రోడ్డు పనులు ప్రారంభం..

ఇటకులపహాడ్ గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణం పనులకు ఈనెల 4న తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేయనున్నట్లు పీఆర్ ఏఈ సంపత్ కుమార్ తెలిపారు.రోడ్డు నిర్మాణంతో ప్రజల కష్టాలు తొలగనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు**



మా కష్టాలు గుర్తించి మా ఊరికి రోడ్డును మంజూరు చేసిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఇన్నేండ్లుగా రోడ్డు సక్రమంగా లేక పడరాని పాట్లు పడ్డాం.. చాలాప్రమాదాలు సైతం చోటుచేసుకున్నాయి. మా కష్టాలు ఎమ్మెల్యేకు పలు దపాలుగా విన్నంచడం జరిగింది. దాంతో ఎమ్మెల్యే స్పందించి నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉంది.

**–చివుట సైదులు, గ్రామస్తుడు, ఇటుకులపహాడ్.**

**దశల వారీగా అభివృద్ధి**



నియోజకవర్గంలో ఉన్న 9 మండలాలను అభివృద్ధి చేయడం నా బాధ్యతగా గుర్తిస్తా. దశల వారీగా అభివృద్ధి చేసుకుంటూ వస్తున్న సందర్భంలో కాస్త ఆలస్యమైన మాట వాస్తవం..ఈ విషయం ప్రజలు గమనించాలి. గతంతో పోలిస్తే అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ఇది జగమెరిగిన సత్యం. ఇంకా కొన్ని గ్రామాలకు వెళ్లే రోడ్లను సైతం త్వరలో పనులను ప్రారంభి ంచుకుందాం. చేసే బాధ్యత కూడా తనదేనని చెప్పారు. ప్రజలు విశ్వసించాలి

**–గాదరి కిశోర్‌కుమార్, ఎమ్మెల్యే తుంగతుర్తి.**



పీఆర్టీయూటీఎస్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

## ఉపాధ్యాయుల సమస్యలు త్వరలో పరిష్కారం

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో పీఆర్టీయూటీఎస్ జిల్లా సమావేశం

బొడ్రాయిబజార్, అక్టోబర్ 1 : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై పరిష్కారానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధితో ఉన్నారని త్వరలో పరిష్కారమవుతాయని సూర్యాపేట ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. స్థానిక పబ్లిక్‌క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన పీఆర్టీయూటీఎస్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూటీఎస్ ముందంజలో ఉందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సంఘ నూతన భవన ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం హక్కుల సాధనే ధ్యేయంగా సంఘం కృషి చేస్తున్నదన్నారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టమైన నాయకత్వంతో సమస్యల సాధనలో పారదర్శకతను కలిగి ఉందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించుకుంటూ సభ్యులకు సేవలు అందిస్తుందన్నారు. అనంతరం పీఆర్టీయుటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి ప్రధాన కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్, పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షుడు బొల్లికొండ కోటయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కట్కూరి రవీందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, మేకల మధుబాబు, వీరబాబు, లక్ష్మణరావు, వినోద్, రమేశ్, నాగరాజు, శంకర్, బషీర్, నల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తిరుమలరాయిని యూత్ అధ్యక్షుడిగా శంకర్



శంకర్‌ను సన్మానిస్తున్న సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు

శాలిగౌరారం, అక్టోబర్ 1: మండలంలోని తిరుమలరాయినిగూడెం గ్రామ శాఖ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా వాడపల్లి శంకర్ నియమించినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయిగోని వెంకన్నగౌడ్ ఆదివారం ప్రకటించారు. అనంతరం శంకర్‌ను నుసర్పంచ్ గౌర వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య సన్మానించారు.

కార్యక్రమంలో యూత్ నాయకులు వాడపల్లి సురేశ్, వాడపల్లి సైదులు, బొల్లెపెల్లి నాగరాజు, చింతకాయల లింగస్వామి, పడాల సుధాకర్, మన్నెబోయిన నాగరాజు, మధు, తెడ్ల శ్రీకాంత్, రాజు, పడాల శివ, ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

## 8న విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ వధూవరుల పరిచయ వేదిక

రామగిరి, అక్టోబర్ 1: విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్లగొండ ఆధ్వర్యంలో ఈనెల 8న విశ్వబ్రాహ్మణ యువతి, యువకులకు ఉచిత వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షకార్యదర్శులు దాసోజు శ్రీనివాస్, పెందోట సోము, పరిచయ వేదిక కన్వీనర్ పగిడి మర్రి వెంకటాచారి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నల్లగొండ హైదరాబాద్ రోడ్డు గల విశ్వకర్మ భవనంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు కార్యక్రమం నిర్వహణ ఉంటుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తల్లిదండ్రులు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిచయ వేదికకు వచ్చే వారు తమ పిల్లల 4x6 సైజు కలర్ ఫొటో తీసుకుని రావాలని కోరారు. పూర్తి వివరాలకు 9885056185, 9553096627లో సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు చిన్నకాపర్తి విద్యార్థులు



యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

చిట్యాల, అక్టోబర్ 1 : యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మండలంలోని చిన్న కాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రుద్రారపు మల్లేశ్ ఆదివారం తెలిపారు. అండర్ 8–10 విభాగంలో చిలివేరు శ్రీరాం, మెట్టు యశ్వంత్, అండర్ 10–12 బాలికల విభాగంలో మెట్టు వర్షిత, బాలుర విభాగంలో కొండ విశ్వసాయి, రుద్రారపు శివసాయి, బొమ్మగోని హేమంత్, 12–14 బాలికల విభాగంలో కొండ అఖిల, బాలుర విభాగంలో మెట్టు మణికుమార్, ఆవు వంశీ ఎంపికైనట్లు ఆయన వివరించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డీఈఓ భిక్షపతి, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి బంగారు పతకాలను అందజేశారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ అభినందించారు.

## ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ కార్యవర్గం



ఎంపికైన సంఘం కార్యవర్గం

చిట్యాల, అక్టోబర్ 1 : ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ మండల కార్యవర్గాన్ని ఆదివారం చిట్యాలలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బరాల స్వామి, గౌరవ సలహాదారుడిగా తాడూరి చంద్రం, దామనూరి కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా కడారి వెంకన్న, నీలకంఠం లింగస్వామి, కోశాధికారిగా ఎస్‌కే గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల శివ, సహాయకార్యదర్శులుగా జడల మహేశ్, వైరాల రాహూల్, కొసనం శేఖర్,ప్రచార కార్యదర్శిగా ఉండ్రాతి నాగరాజును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నారబోయిన శ్రీనివాసు, సంఘం మండల గౌరవాధ్యక్షుడు బెల్లి యాదయ్య, కమ్మంపాటి నర్సింహ పాల్గొన్నారు.

## మూసీ రెండు గేట్ల ద్వారా నీటి విడుదల

కేతేపల్లి, అక్టోబర్ 1 : మూసీ ప్రాజెక్టు రెండు గేట్ల ద్వారా ఆదివారం దిగువకు నీటి విడుదల కొనసాగింది.ప్రాజెక్టు రెండు క్రస్ట్ గేట్లను ఒక్కో అడుగు మేర ఎత్తి 918.51 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.కుడి కాలువకు 244.35 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 268.78 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.మొత్తం 1513.41 క్యూ సెక్కుల ఔట్‌ఫ్లో దిగువకు వదులుతున్నారు. ఇన్‌ఫ్లో 1606.12 క్యూసెక్కులు వస్తుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645(4.46 టీఎంసీలు) అడుగులు కాగా ప్రస్తుతం 644.51(4.338 టీఎంసీలు)అడుగులుగా ఉన్నట్లు ఏఈ ఉదయ్ కుమార్ తెలిపారు.

## యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా దుర్గయ్య



నియామకపత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యం, కమిటీ సభ్యులు

రామన్నపేట, అక్టోబర్1: మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ముక్కాముల దుర్గయ్యను అఖిల భారత యాదవ సంఘం యాదాద్రిభువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. భువనగిరిలో జరిగిన సంఘం సమావేశంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ...తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు, జిల్లా అధ్యక్షుడు సుక్కాల సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ బలరాం, మహాసభ మండలాధ్యక్షుడు తిరుగుడు మల్లికార్జున్, ముక్కెర్ల వెంకటేశ్, గోగు వెంకటేశ్, జంగ య్య, గోగు శ్రీశైలం, ముక్కాముల సత్తయ్య, ఐలయ్య, నరేశ్ తదితరులు ఉన్నారు.

## పెరిక సంఘం ఆకారం కొత్త కార్యవర్గం

శాలిగౌరారం, అక్టోబర్ 1 : పెరిక సంఘం ఆకారం గ్రామ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా లోకాని వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా బస్వ రాజు, ప్రధాన కార్యదర్శిగా కొండ్ర జానకీరాములు, ట్రెజరర్‌గా వలిశెట్టి కోటయ్యతో పాటు మరి కొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు కమిటీ ఆదివారం తెలిపింది.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి

శాలిగౌరారం, అక్టోబర్ 1: మండలంలోని ఎన్‌జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన సంకటి లింగయ్యకు చెందిన ఆవు విద్యుదాఘాతానికి గురై ఆదివారం మృతి చెందింది. మేత మేస్తుండగా ట్రాన్స్ ఫార్మర్ తాకి షాక్ గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు.

దీని విలువ రూ.50వేల వరకు ఉంటుందని పేర్కొ న్నాడు.